విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 20, అక్టోబర్ 2023

జగన్ అధికారం రైతుల జీవితాలకు శాపం

లక్షల ఎకరాల్లో పంటలు కోల్పోయిన అన్నదాతలు

ఉమ్మడి జిల్లాలో పంటలు పరిశీలించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ

పంటలు పరిశీలిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో అనంతపురం. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్ రెడ్డి అధికారంలో రైతుల బతుకులు శాపంగా మారాయని లక్షల రూపా యలు ఖర్చు చేసి పెట్టుబడి పెడితే అన్నదాతకు అప్పులే మిగులు తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యు డు జగదీష్, అనంతపురం సత్యసాయి జిల్లాల కార్యదర్శులు జాఫర్, వేమయ్య యాదవ్, సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు,రైతు సంఘం నాయకు లతో కలసి సత్యసాయి, అనంతపురం జిల్లాల పరిధిలోని చెన్నేకొత్త పల్లి, హంపాపురం, రాప్తాడు, రామ్నేపల్లి, గార్లదిన్నె, ఎగువపల్లి తదితర ప్రాంతాల్లో పంటలు పరిశీలించి బాధిత రైతులతో జరిగిన నష్టాలను తెలుసుకున్నారు. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి ఆరుగాలం శ్రమిస్తే పంట చేతికందక కనీసం కూలీలకు బత్యం ఇవ్వలేని పరిస్థితి ఎదురైందని సీపీఐ నాయ కుల ఎదుట బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో వర్షాలు లేక చేతికందే పంట పూర్తిగా ఎండిపోయిందని, చేసే దేమీ లేక పశువుల మేతకు వదిలేయాల్సి వస్తోందని వాపో యారు. రామక్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు లక్షల ఎకరాల్లో పెట్టి పూర్తిగా నష్ట పోయారని కనీస పెట్టుబడులు సైతం రాకపోవడంతో అన్న దాతలు దిక్కుతోచని స్థితిలో పడ్డారని విచారం వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఉపాధి లేక వలసలు అధికమౌతున్నాయన్నారు. రాష్ట్రంలో రైతులు,రైతు కూలీలు ఆర్థిక సంక్షోభంతో అల్లాడిపోతున్నా జగన్ ప్రభుత్వానికి వారిని ఆదుకుందామనే ఆలోచనే లేదని మండిపడ్డారు.రాష్ట్రంలో రైతులు అప్పుల్లో కూరుకుపోయి అధోగతి పాలౌతున్నా సీఎం సహా ఏ ఒక్క మంత్రి కూడా బాధిత రైతును పరామర్శించిన దాఖ లాలు లేవని ప్రజాప్రతినిధులు గ్రామీణ ప్రాంతాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని అసహనం వ్యక్తం చేశారు. గ్రామీణ రైతులు, వ్యవసాయ కూలీలను సీఎం జగన్ భిక్షగాళ్ళ లా చూస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహ మంత్రులందరూ పంటలు నష్టపోయిన ప్రాంతాలకు వెళ్ళా లని బాధిత రైతుల దయనీయ పరిస్థితిని గుర్తించాలని డిమాండ్ చేశారు. పంట నష్టాలను అంచనా వేసి ఎకరాకు రూ.30 వేల నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. దీంతోపాటు రైతులు తీసుకున్న పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, యుద్ధప్రాతిపదికన గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలకు 2 వందల రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జరిగిన పంట నష్టాలపై సీఎం జగన్ వ్యవసాయ శాఖ మంత్రి సహా సంభందిత అధికా రలతో సమీక్ష సమావేశం నిర్వహించడమే కాకుండా కేంద్ర బృందాలను రప్పించి బాధిత రైతులను ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.తుంగ భద్ర, శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్ లలో నీరు లేదని దీంతో మెట్ట ప్రాంతాలే కాకుండా ఆయకట్టు ప్రాంతాల్లో సైతం పంటలు ఎండుదశకు చేరుతున్నాయని ఏకరువు పెట్టారు. ఎన్నడూ లేనివిధంగా కృష్ణా డెల్టా క్రింద కూడా పంటలు పూర్తిగా ఎండిపోతుంటే వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపిలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారని ధ్వజమెత్తారు. దొంగఓట్లు ఎలా వేయించుకోవాలని, ఎవరిని జైల్లో పెడదామా అని సీఎం జగన్ యోచించడమే గాని రైతులను ఎలా ఆదుకుందామనే ఆలోచన లేకుండా పోయిందని విరుచుకు పడ్డారు. మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా నష్టపోయిన పంటలను పరిశీలించి ఈనెల 27,28 తేదీల్లో విజయవాడలో చర్చించి వైసిపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

ఎంఏ అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్స్ యధావిధిగా కొనసాగింపు

ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ విద్యార్థి సంఘాల విజయం

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ: ఎస్కేయూలో అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్సును యధావిధిగా కొనసాగిస్తూ తీసుకున్న నిర్ణ యాన్ని స్వాగతిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. గురువారం విశ్వవిద్యాలయంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణయ్య కుళాయిస్వామి, ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు వేమన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గిరి మాట్లా డుతూ.. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఎంఏ అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్సును తీసివేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతి రేకిస్తూ విద్యార్థి సంఘాల యూనివర్సిటీ ప్రధాన గేటు ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టడంతో విశ్వవిద్యాల అధికారుల్లో చలనం వచ్చిందన్నారు. యూనివర్సిటీలో గతంలో కూడా ఎల్ఎల్‌బి మూడు సంవత్స రాల కోర్సును ఎత్తివేయాలని చెప్పి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి సంఘాలు పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తే రాష్ట్ర ప్రభు త్వం స్పందించి లా కోర్సును యధావిధిగా కొనసాగిచ్చేట్టు ప్రకటన చేయడం జరిగింది. ఎంఏ అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్సు ను ఎత్తివేయాలని యూనివర్సిటీ యం త్రాంగం ఉన్నత అధికారులకు లేఖ రాయడంతో వామపక్ష విద్యార్థి సంఘాలు ఉద్యమాలు, రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మాజీ ఎస్కే యూనివర్సిటీ విద్యార్థి మాజీ శాసనసభ్యులు చొరవ చూపి ఉన్నత విద్యా మండలి హేమచంద్ర రెడ్డితో విశ్వవిద్యా లయంలో అడల్ట్ ఎడ్యుకేషన్ భాగాన్ని కొనసాగించాలని ఉన్నత విద్యా చైర్మన్ ఎస్కేయులో అడల్ట్ ఎడ్యుకేషన్ విభాగాన్ని కచ్చితంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఎస్కే యూని వర్సిటీలో ఎంఏ అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్స్ కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రరెడ్డికి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర అధ్యక్షులు ఉమా మహేష్, నాయకులు మంజు విశ్వ ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్దు భీమేష్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులు పరిశీలన

విశాలాంధ్ర-ఉరవకొండ: చిన్న ముస్టూరు గ్రామ సమీపంలో జరుగుతున్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్సీ మరియు శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ వై.శివరామిరెడ్డి స్థానికుల తో కలిసి పరిశీలించారు. సువర్ణ ట్రస్ట్ ద్వారా టీటీడీ వారు ఈ దేవాలయం నిర్మించడానికి పది లక్షల రూపాయలు మంజూరు చేయడంతో, నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గ్రామ కమిటీలు ముందుకు వస్తే దేవాలయ నిర్మాణం కోసం 10 లక్షల చొప్పున మంజూరు చేయిస్తామని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు.

కియా కంపెనీ రెండు కార్లు దాతృత్వం

విశాలాంధ్ర-జెఎన్‌టియుఏ: కియా కంపెనీ ఎస్కేయూ ఇంజనీ రింగ్ కళాశాలకు రెండు కార్లను ఉచితంగా అందించి దాతృత్వాన్ని చాటారు. విద్యార్థులకు ప్రాక్టీనాలజీని పెంపొందించుకునేందుకు విశ్వవిద్యాలయానికి అందజేసినట్లున కంపెనీ యాజమాన్యం తెలి పింది. కియా కంపెనీ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ కెల్విన్ కార్లకు సంబం ధించిన పత్రాలను వైఛాన్సిలర్‌కి అందజేశారు.వీసీ కియా కంపెనీకి కృతజ్ఞతలు తెలియజేశారు

జగనన్న ఆరోగ్య సురక్ష' తనిఖీ

విశాలాంధ్ర-అనంతపురం: నగరంలోని కోర్ట్ రోడ్డు వద్దనున్న వైఎస్ఆర్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను గురువారం అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులను ఆస్పత్రికు రెఫర్ చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద లకు వైద్యం భారం అవ్వకూడదని ఉచితంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' క్యాంప్‌లు నిర్వహిస్తున్నారని తెలిపారు.

రైతుల చందాలతో ఐరన్ బ్రిడ్జి నిర్మాణం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహొన్నూరు గ్రామ సమీపంలో మూడేళ్ల క్రితం హెచ్చెల్సీ కాలువపైన ఉన్న వంతెన దీంతో రెండేళ్ల క్రితం రైతులు చందాలు వేసుకొని ఐరన్ బ్రిడ్జిను ఏర్పాటు చేసుకున్నారు. అదికూడా 20 రోజుల క్రితం కూలి పోవడంతో అధికార యంత్రాంగం పట్టించుకోలేదు. తిరిగి రూ.65 వేలకుపైగా చందాలు వేసుకొని ఐరన్ బ్రిడ్జిని ఏర్పాటు చేసు కున్నట్లు రైతులు తెలిపారు. మరో రైతు సహాయంతో జేసీబీతో వది ట్రిప్పులుకుపైగా గ్రావెల్ వేసుకుని పొలాలకు వెళ్లే రోడ్డుకు ఏర్పడిన గుంతను పూడ్చుకున్నారు.

నాలుగో ఏడాదీ.. జగనన్నచేదోడు

అర్హులైన 14,795 మందికి రూ.14.79 కోట్ల లబ్ధి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు బహిరంగ సభ నుంచి గురువారం వరుసగా నాలుగో ఏడాది జగనన్న చేదోడు పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ. 325.02 కోట్ల ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ (ఎఫ్.ఏ.సీ) కేతన్ గార్గ్, డిఆర్‌ఓ గాయత్రీ దేవి, వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ రిజ్వాన్, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసులు, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలు, బిసి కార్పొరేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ (ఎఫ్.ఏ.సీ) కేతన్ గార్గ్ మాట్లాడుతూ జిల్లాలో 2023-24వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జగనన్న చేదోడు పథకం కింద అర్హులైన 14,795 మంది రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు రూ.14.795 కోట్ల ఆర్థిక సాయం జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2019-20వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జగనన్న చేదోడు పథకం కింద అర్హులైన 12,882 మందికి రూ.12.882 కోట్లు, 2021-22వ ఏడాదికి సంబంధించి 12,402 మంది లబ్ధిదారులకు రూ.12.402 కోట్లు, 2022-23లో 14,882 మంది లబ్ధిదారులకు రూ.14.882 కోట్ల ఆర్థిక సాయం జమ చేశామని తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్న వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా ఎదగడానికి, షాపులున్న రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్లకు ఏడాదికి 10 వేల రూపాయల చొప్పున ఐదేళ్లకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు రూ.14.79 కోట్ల మెగా చెక్‌ను కలెక్టర్ (ఎఫ్.ఏ.సీ) అందజేశారు.

బస్‌స్టాండ్‌లో నూతన వైద్యశాల ప్రారంభం

ఆర్టీసీ ఉద్యోగుల సౌకర్యార్థమే .. ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి గారి మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం బస్ స్టేషన్‌లో రూ.67.74 లక్షల అంచనా విలువతో నిర్మించిన నూతన వైద్యశాలను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి గారి మల్లికార్జున రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్.ద్వారకా తిరుమలరావు, ఎంపీ తలారి రంగయ్య, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ మంజుల, ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి సుమంత్.ఆర్.ఆదోని, తదితరులు పాల్గొన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి గారి మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగు లందరికీ ఉపయోగపడే విధంగా అన్ని రకాల సదుపాయాలతో అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో రూ.67.74 లక్షలతో అధునాతనంగా వైద్యశాలను నిర్మించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్.ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అవసరమైన చోట డిస్పెన్సరీలను విడుతలవారీగా అధునాతనంగా తీర్చిదిద్దు తున్నామన్నారు. ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులందరూ ప్రభుత్వ ఉద్యోగులని, ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కారణ మని, ఇందుకు తాము ఎంతో గర్వపడుతున్నామన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పారని,విలీనం చేసి చూపించారన్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులన్నీ తొలగిపోవాలి

మాజీ మంత్రి పరిటాల సునీత ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- రామగిరి: చంద్రబాబు నాయుడిపై పెట్టిన అక్రమ కేసులు అన్ని వీగిపోయి ఆయన ఆరోగ్యంగా జైలు నుంచి బయటికి రావాలన్న మాజీ మంత్రి పరిటాల సునీత ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రుల సందర్భంగా రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలోని ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానంలో దీపోత్సవం నిర్వహించారు. 9 మంది మహిళల చేత.. ఒక్కొక్క మహిళ 365 దీపాలు కలిగిన వత్తి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేసి అర్చనలు కూడా చేయించారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో బాబు కోసం మేము సైతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబుపై పెట్టిన కేసులన్నీ తాత్కాలికమేనని... ఆయన త్వరలోనే నిజాయితీ నిరూపించుకొని బయటికి వస్తారని ఆకాంక్షించారు.

ఎంసీఏ, ఎంబీఏ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర- జెఎన్టియుఏ: జేఎన్టీయూఏ విశ్వవిద్యాలయం పరిధిలో ఆగష్టు, సెప్టెంబర్‌లలో నిర్వహించిన ఎంసీఏ మూడవ సెమిస్టర్ (ఆర్21), (ఆర్20), (ఆర్17) సప్లిమెంటరీ ఫలితాలు, ఒకటవ సెమిస్టర్ (ఆర్21), (ఆర్ 20) మరియు (ఆర్17) సప్లిమెంటరీ ఫలితాలు, ఎంబీఏ మూడో సెమిస్టర్ (ఆర్21), (ఆర్ 17) సప్లిమెం టరీ, ఒకటవ సెమిస్టర్ (ఆర్21), (ఆర్ 17) సప్లిమెంటరీ ఫలితా లను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ.కేశవరెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య బి.చంద్ర మోహన్‌రెడ్డి తెలిపారు. జేఎన్టీయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చన్నారు

గొడ్డు మోతు వ్యాధికి ఉచిత వైద్యం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: మల్లీపల్లి గ్రామంలో గొడ్డు మోతు వ్యాధికి సంబంధించి గురువారం వైద్యశిబిరం నిర్వహించారు.డాక్టర్ శ్రీనివాస గుప్తా, జిల్లా పశుగణాభివృద్ధి డాక్టర్ టీవీ సుధాకర్ హాజరై 187 పశువులకు వివిధ రోగాలకు, 41 గొడ్డు మోత పశువులకు, 99 దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

జై కిసాన్ ఆధ్వర్యంఓ రైతులకు అన్నదానం

విశాలాంధ్ర-ఉరవకొండ: జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు దేవుళ్లకు అన్న ప్రసాదం అనే కార్యక్రమాన్ని గురువారం గవి మఠం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవ రాజేంద్ర మహాస్వామి ప్రారంభించారు. జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు మాట్లాడుతూ "రైతు దేవుళ్లకు అన్న ప్రసాదం" అనే కార్యక్రమంలో పోషక విలువలతో పరిశుభ్రమైన ఆహార పదార్థాలు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు నాగమల్లి రజిని కుమారి, నాగమల్లి గోపాల్, నాగమల్లి వంశీకృష్ణ, బాబు సురేంద్ర, రమేష్, పాల్గొన్నారు.

ఐదుగురు కూలీలకు అస్వస్థత

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని కొళగానహళ్లి గ్రామంలో ఓ రైతు పొలంలో రసాయనిక ఎరువులు చల్లేందుకు వెళ్లి ఐదుగురు వ్యవసాయ కూలీలు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గురువారం నాగరాజు అనే రైతు పొలంలో వరి పంటకు 18 యూరియా బస్తాలను, 4జీ ఫ్రీడన్ మాత్రలు చల్లేం దుకు గ్రామానికి చెందిన రఘు, జగదీష్, మహేంద్ర, వేణుగోపాల్, నాగరాజు పొలంలో వరిపంటకు ఎరువులు వేసేందుకు వెళ్లి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఉద్దేహాళ్లోని ఓ ప్రైవేటు వైద్యుల వద్ద ప్రథమ చికిత్స అనంతరం బళ్లారికి తరలించారు.

గ్రామీణ పేదలకు మెరుగైన వైద్య సేవలు

జడ్పీటీసి పసుపుల హేమావతి

విశాలాంధ్ర- రాప్తాడు: గ్రామీణ పేదలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సీఎం జగన్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని జడ్పీటీసి పసుపుల హేమావతి అన్నారు. మరూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రభావతి ఆధ్వర్యం లో నిర్వహించారు. పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని ఉచితంగా అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే ఎలాంటి వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్, కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, డాక్టర్ శివకృష్ణ, బీసీ సెల్ మండల కన్వీనర్ మరూరు ఆది, మరూరు చెన్నారెడ్డి, నారాయణస్వామి పాల్గొన్నారు.

బాబు కోసం గంగ పూజలు

విశాలాంధ్ర-ఆత్మకూరు: మాజీ సీఎం చంద్రబాబు ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని, జైలు నుంచి కడిగిన ముత్యంలా బయటకు రావా లని కోరుతూ ఆత్మకూరు మండల టీడీపీ నాయకులు కోరు కున్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా గురువారం సింగంపల్లి గ్రామ చెరువులో గంగాదేవికి పూజల నిర్వహించారు. ఏపీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబును కక్షతో అక్రమ అరెస్ట్ చేసి న్యాయానికి సంకెళ్లు వేసి రిమాండ్ కు తరలించారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసి కుళ్లాయప్ప, ఐటీడీపీ బిల్లే బాల ఉజ్జినప్ప, తెలుగు యువత అంకె ఆనంద్, నాయకులు గాలి నరసింహులు, మహేష్, శీనానాయక్, చెన్నమ్మ, మంగలి ఆనంద్, దొడగట్టు నాగార్జున, పొడిచెరువు నాగేంద్ర, మంత్రిగారి నరేష్, సూర్యనారాయణ, లక్ష్మీ నారాయణ, బోయరమేష్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

- వర్షాలు లేక పంటలన్నీ దెబ్బతిని రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు..
- అంబానీ ఆదానీలకు కల్పించిన ఊరట రైతులకు కల్పించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

పంటలు పరిశీలిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర -శింగనమల: ప్రస్తుత వర్షాకాలంలో సకాలంలో వర్షాలు రాకపోవడంతో రైతులు సాగుచేసిన పంటలు, పత్తి, ఆముదం, వేరుశనగ, కంది, పెసర, అలసంద తదితర పం టలు పూర్తిగా నష్టపోయారని, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని సిపిఐ రాష్ట్రకార్యదర్శి కె,రామకృష్ణ అన్నారు. గురువారం గార్లదిన్నె మండలం ఎగువపల్లి గ్రామంలో వేరుశనగ, పత్తి, ఆముదం పంటలు నష్టపోయిన రైతుల పొలాలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ అనంతపురం జిల్లా కార్య దర్శి సి,జాఫర్, సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్ పరిశీలించి రైతుల కష్టాలను అడిగితెలుసుకున్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ ఎకరాకు నిజా.40వేలు పెట్టుబడులు పెట్టి వేరుశనగ, కంది, ఆముదం, పత్తి, పం టను రైతులు సాగు చేశారని, అయితే సకాలంలో వర్షాలు రాకపోవడంతో పంట దిగబడి 90 శాతం తగ్గిపోయిం దన్నారు. ఆముదం, పత్తి, పంటలు కూడా పూర్తిగా నష్ట పోయారని, కౌలు రైతుల పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. శింగ నమల నియోజకవర్గంలో హెచ్ఎల్‌సి కాలువ రైతులకు అందుబాటులో ఉన్న ప్పటికీ ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను పూర్తి చేయకపోవడంతో వ్యవసాయానికి సాగునీరు అందడం లేదన్నారు. భవిష్యత్తులో సాగునీరు, తాగునీటికి కూడా కష్టాలు తప్పవని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ డెవలప్మెంట్ కార్పొరేషన్ కరువు నివా రణ ప్రాజెక్టుల్లో హంద్రీనీవా ప్రాజెక్టు ఉన్నప్పటికీ కూడా పాలకుల నిర్లక్ష్యం కారణంగా పనులు చేపట్టలేకపోయారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, పంటలు నష్టపోయిన రైతులను పూర్తిగా ఆదుకొని నష్ట పరిహారం అందించాలని, హెచ్ఎల్‌సి కాలు వల కింద పంటలు సాగు చేస్తున్న రైతులకు పంట పూర్తి అయ్యే వరకు సాగునీటిని అందించాలని కోరారు. ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి క్షేత్రస్థాయి పర్యటన చేసి రైతుల కష్టాలు అడిగి తెలుసుకోవాలని సూచించారు. రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలను మాఫీచేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడు తున్నట్లు తెలి పారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేసి రైతుల సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకొని రాష్ట్రస్థాయి సమావేశంలో నివేదికల రూపొందించుకొని భవిష్యత్ కార్యాచరణకు సంసిద్ధులవుతా మన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాల్యం నారాయణ స్వామి, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిరుతల మల్లికార్జున, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వైఎల్ రామాంజ నేయులు, సిపిఐ శింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణ స్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చెన్నప్ప యాదవ్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రాము, సిపిఐ గార్లదిన్నె మండల కార్యదర్శి శర్మాస్ వలి, రైతు సంఘం కార్యదర్శి వన్నూర్ వలి, నూర్‌భాషా, చౌడప్ప చిరు, షాషావలి, సుబ్బా రెడ్డి చిన్న వన్నూర్, ఖాదర్భాష దస్తగిరి, బషీర్, ఏకే నరసిం హులు, పి.మల్లికార్జున దివాకర్, పిరామచంద్ర హనుమంత రెడ్డి, సుబ్బయ్య చంద్రమోహన్, అశ్వర్థరెడ్డి, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: నగరంలోని శారదా నగర్ ప్రభుత్వ క్యాన్సర్ విభాగంలో గురువారం రొమ్ము క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వర రావు రొమ్ము క్యాన్సర్ రావడానికి గల కారణా లను, అందుబాటులో ఉన్న చికిత్స విధానాలను వివరించారు. క్యాన్సర్ యూనిట్ విభాగాధిపతి డాక్టర్ సతీష్ మాట్లాడుతూ... మన రాష్ట్రంలో లక్ష మందిలో 40 మంది రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. మొదటి దశలోనే గుర్తించి చికిత్స తీసుకున్నచో ఫలితాలు చాలా మెరుగుగా ఉంటాయని పేర్కొన్నారు. రొమ్ము పాలు ఇచ్చే తల్లులలో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు చాలా తక్కువ శాతం ఉంటుంది అని తెలిపారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో– శ్రీ సత్యసాయి: జిల్లాలో తీవ్ర వర్షా భావంతో పంటలు సాగుచేసిన అనేక మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం చెన్నె కొత్తపల్లి మండలంలో ఆయన పర్యటించి వేరుశనగ పంటలను పరిశీలించారు. వ్యవసాయం మీదనే ఆధారపడి రైతులు వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేశారన్నారు. కరువు జిల్లాలో వర్షాలు రాకపోవడంతో అప్పులు చేసి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రతి రైతుకు పంట నష్టపరిహారం కింద ఎకరానికి రూ.30 వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఖరీఫ్ సీజన్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు సంబంధించిన విత్తనాలు, ఎరువలను ప్రభుత్వం ఉచితంగా అందించాలని కోరారు. వెంటనే శ్రీ సత్యసాయి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. బ్యాంకుల్లో సొసైటీలో ఉన్న రైతు రుణాలను పూర్తిగా మాఫీ చేసి రైతులను ఆదుకోవాలన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా జిల్లాలోని అన్ని చెరువులకు పూర్తిస్థాయిలో నీరు అందించి భూగర్భ జలాలు పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయమే జీవనాధారంగా జీవించే రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి జగదీష్ సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యాధవ్, అనంతపురం జిల్లా సిపిఐ కార్యదర్శి సి.జాఫర్, మల్లికార్జున, ఏపీ రైతు సంఘం శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి జే.వీ రమణ, రైతుసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి మహదేవ్, పోలేపల్లి ముత్యాలప్ప, నాగరాజు, సికేపల్లి మండల సిపిఐ కార్యదర్శి ముత్యాలప్ప, అగ్గి రాము, కమతం కాటమయ్య, వెంకటేష్, గోవిందు, నరసింహులు, నారాయణ రైతులు మహిళలు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దగా కోరు ప్రభుత్వాన్ని రూపుమాపుదాం

టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి

సీపిఐ జనసేన సంఘీభావం

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

విశాలాంధ్ర–పెనుకొండ: మండల పరిధిలోని ఎర్ర మంచి గ్రామం నందు గురువారం తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె పార్థసారథి ఆధ్వర్యంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు నేతృత్వంలో చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరణ ఇస్తూ దగాకోరు ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి ప్రజలు మేల్కొనాలని కోరుతూ ఇంటిం టికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఆరు నెలల నుంచి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అకృత్యాలు వివరించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కి రాజారెడ్డి రాజ్యాంగాన్ని నడిపిస్తు న్నారని, పిచ్చి తుగ్లక్ పరిపాలనకు స్వస్తి పలికాల్సిన అవసరం ఉన్నదని ప్రజలను మేల్కొల్పుటకు గ్రామం లో వాడవాడలా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసింహులు, చిన్న వెంకట రాముడు, చిన్నప్పయ్య ,కేశవయ్య, కృష్ణ మూర్తి, సుబ్బరత్నమ్మ, అనసూయమ్మ, గాయత్రి, సిపిఐ నాయకులు జాఫర్, వెంకట రాముడు, జన సేన నాయకులు కుమార్, రాజేష్, స్థానిక నాయకులు ప్రసాద్, రామాంజనేయులు, సోమశేఖర్ పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ డివిజన్ నూతన కమిటీ ఎంపిక

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండ పట్టణంలోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఏఐఎస్ఎఫ్ పెనుకొండ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై డివిజన్ అధ్యక్షునిగా గణేష్, కార్యదర్శిగా ఆదర్శ, డివిజన్ ఉపాధ్యక్షులుగా షాహిద్, మనోజ్ సహాయ కార్యదర్శులుగా అనిల్, మంజు కార్యవర్గ సభ్యులుగా షారుఖ్, వంశీ, జిలన్‌లను ఎన్నుకున్నారు.

రాష్ట్రం మొత్తం న్యాయం కోసం ఎదురు చూస్తోంది..

.. పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర–ధర్మవరం: రాష్ట్రం మొత్తం న్యాయం కోసం ఎదురు చూస్తున్నదని, ఇది కేవలం చంద్రబాబు నాయుడు కుటుంబానికి జరిగిన అన్యాయం కాదు అని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. గురువారం ధర్మవరంలో ఆయన బాబుతో నేను అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ వైసీపీ అరాచకాలు, అక్రమంగా చంద్రబాబుపై పెట్టిన కేసులను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ, ముందుకు సాగారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ చంద్రబాబు విషయంలో చివరికి న్యాయమే గెలుస్తుంది అని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎవరి నోట విన్నా.. ఎవరిని కదిలించినా న్యాయం కోసం ఎదురుచూస్తున్నామనే మాట వినిపిస్తోందని తెలిపారు. వ్యాపారులు, దుకాణదారులు ఇలా అన్నివర్గాల వారిని కలిసి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. చంద్రబాబు విషయంలో ప్రభుత్వం కక్ష సాధింపుకు పాల్పడుతోందని.. ఆయన ఎలాంటి తప్పు చేసి ఉండరన్న అభిప్రాయం వ్యక్తమవుతోందన్నారు. కోర్టుల్లో వాయిదాల మీద వాయిదాలు పడుతూ 40 రోజులకు పైగా చంద్రబాబు జైల్లో ఉండటం పట్ల ప్రజలు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు బెయిల్‌పై రావాలనుకుంటే ఎప్పుడో జరిగేదని, ఎలాంటి తప్పు చేయలేదని నిరూపించుకునేందుకే ఇన్ని రోజులు జైల్లో ఉండాల్సి వచ్చిందని అన్నారు. అనంతరం స్థానిక సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకోగా, వర్షాకాలం వస్తే అసలు ఇళ్లలో ఉండే పరిస్థితి కూడా లేదని కాలనీవాసులు చెబుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత శాశ్వత ప్రాతిపదికన కాలనీల్లో కచ్చితంగా వీటన్నింటినీ పరిష్కరిస్తామని శ్రీరామ్ అన్నారు.

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు ఆర్థిక చేయూత..

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు అల్లం రామశేషయ్య తనయుడు అల్లం దామోదర్ కి, బత్తలపల్లి మండలం జ్వాలాపురం గ్రామానికి చెందిన ధారా శివయ్యకు ఇటీవల ప్రమాదానికి గురయ్యారు.జనసేన పార్టీ అధిష్టానం అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు అల్లం రామశేషయ్యకు రూ.50 వేల విలువ చేసే చెక్కును అదేవిధంగా శివయ్యకు రూ.2,489 విలువచేసే చెక్కును జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారి స్వగృహంలో వారి చేతులమీదుగా కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపత్కాలంలో అండగా నిలి చిన పవన్ కళ్యాణ్‌కు,చిలకం మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలను తెలిపారు.

చిరు, గార్మెంట్ వ్యాపారులకు పరామర్శ : పట్టణంలో ఇటీవల కార్పొరేట్ సంస్థ అయిన మాంగల్య సిల్క్స్ ప్రారంభోత్సవం అయ్యాక చిరు బట్టల వ్యాపారాలు దెబ్బతింటున్నాయని సమాచారం తెలుసుకున్న చిలక మధుసూదన్ రెడ్డి గురువారం వారిని స్వయంగా వెళ్లి పరామర్శించారు. లక్షల్లో అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన కూడా మాకు వ్యాపారాలు జరగటం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే దసరా లోపల మాంగల్య షాపును తొలగించడం జరుగుతుందని, ఆ బాధ్యతను తానే తీసుకుంటానని తెలిపారు. పట్టు చీరల వ్యాపారాలు కూడా మాంగల్య షాపు వల్ల దెబ్బతింటున్నాయని, తెలిసినా కూడా షాపును ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రారంభించడం హేయమైన చర్య అని ముక్తకంఠంతో ఖండించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర–ధర్మవరం: నాటుసారా వాడకంపై కలిగే అనర్థాల పైన గ్రామ ప్రజలకు గురువారం అవగాహన సదస్సును రాష్ట్ర సెబ్ జాయింట్ కమిషనర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో నేలకోట తాండా గ్రామంలో నిర్వహించారు. కమిషనర్ నాగలక్ష్మి మాట్లాడుతూ నాటుసారాతో పాటు మత్తు పదార్థాలపై గత రెండు నెలలుగా సెబ్ బృందం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నదని, మత్తు పదార్థాలను వాడటం వల్ల విద్యార్థుల జీవితాలు నాశనం అవుతాయని, మానవ సంబంధాలు పూర్తిగా దెబ్బతిని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. సమాజాన్ని సారా, మత్తు పదార్థాల నుంచి రక్షించడానికి, ప్రజలు, విద్యార్థులు, యువత సన్నద్ధం కావాలని తెలిపారు. పిల్లలను బాగా చదివించి, ఉన్నత ఉద్యో గాలు వచ్చే విధంగా సమాజసేవకు పాల్పడే విధంగా తీర్చిదిద్దాలని తెలిపారు. మత్తు పదార్థాలపై టోల్ ఫ్రీ నెంబర్ 14500కు తెలియ జేయాలని తెలిపారు. అవగాహన సదస్సులో సెబ్ సీఐ.లక్ష్మీ దుర్గయ్య గ్రామ సర్పంచ్ రామిబాయి, ఉపసర్పంచ్ శాంతిబాయి, ఎస్సై సుశీలమ్మ, పంచాయతీ కార్యదర్శులు, సూర్యనారాయణ, చంద్రిక, హెడ్ కానిస్టేబుల్స్ రమేష్ బాబు, కానిస్టేబుల్స్ రామలింగ, మల్లికార్జున, కిరణ్, కృష్ణవేణి, అరుణ , తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం..

విశాలాంధ్ర–లేపాక్షి: గ్రామీణ ప్రాంతాల్లో పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వ అడుగులు వేస్తుందని పులమతి సర్పంచ్ అశ్విత నారాయణ పేర్కొన్నారు. గురువారం ఉదయం పులమతి ప్రభుత్వ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించారు. వైద్య అధికారులు రాజ్‌కుమార్ వైద్య సిబ్బంది సేవలు అందజేశారు. సర్పంచ్ ప్రత్యేకంగా గర్భవతులకు పసుపు కుంకంగా పెద్ద ఎత్తున చీరలు పంపిణీ చేశారు. పంచాయతీ వ్యాప్తంగా 500 మందికి పైగా వైద్య సేవలు అందించామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహనాయుడు, ఈఓఆర్‌డి శివన్న, స్థానిక ఎంపీటీసీ నాగజ్యోతి, మండల కన్వీనర్ నారాయణస్వామి, లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ పాల్గొన్నారు.

23 నుండి క్రికెట్ టోర్నమెంట్..

విశాలాంధ్ర–గుడిబండ: గుడ్డదహళ్లిలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ఆ గ్రామ అభయాంజనేయ స్వామి క్రికెట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 25 వరకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల జట్లు 600 ఎంట్రీ ఫీజు చెల్లించి పాల్గొననాలని కోరారు. టోర్నీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు సీడబ్ల్యూసి మెంబెర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి, గుడిబండ మాజీ జెడ్ పీటిసి సభ్యులు జిబి శివకుమార్ గుడిబండ సర్పంచ్ కరుణాకర్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ జిబి సుధాకర్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని, ఫైనల్ విజేత జట్టుకు 15000 రన్నర్స్‌కు 8000 బహుమతి ఇస్తామని తెలిపారు.

21 నుంచి వెలిచెలమలో ఉరుసు

విశాలాంధ్ర–ఎన్ పి కుంట: మండలంలోని వెలిచెలమల గ్రామంలో 21 వ తేది శనివారం నుంచి చిన్న కుళ్ళాయి స్వామి ఉరుసు మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు గురువారం వెలిచలమల గ్రామస్తులు పేర్కొన్నారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి పేట బావి నుంచి కీలుగుర్రాలు, గధకర్రల పై వివిధ ప్రదర్శనలు మేళ తాళాలతో ఊరేగింపు, పీరు కుదుటకు వచ్చే కార్యక్రమం, మధ్యాహ్నం మూడు గంటలకు పానకం దుత్తలు, చెక్కభజనల కార్యక్రమం రాత్రి 8 గంటలకు గంధం మెరవని కార్యక్రమం జరుగుతాయని తెలిపారు, రాత్రికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని గ్రామ పెద్దలు తెలిపారు. 22వ తేదీ ఆదివారం ఉదయం నాలుగు గంటలకు స్వామివారి అగ్నిగుండ ప్రవేశం, స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు

హిందూ స్మశాన స్థలాన్ని పరిశీలన

సిపిఐ నాయకుల ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం

విశాలాంధ్ర -బత్తలపల్లి : మండల కేంద్రంలోని తాడిపత్రి రోడ్డులో ఉన్న హిందూ స్మశాన స్థలాన్ని గురువారం సిపిఐ మండల కార్యదర్శి గోగుల బండల వెంకటేశు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కమతం కాటమయ్య, కుల్లాయప్ప శాలివాహన సంఘం నాయకుడు వెంకటరమణతో కలసి తహసిల్దార్ యుగేశ్వరిదేవి పరిశీలించారు. స్మశాన వాటికను సర్వే చేయించి గుర్తింపురాళ్లు ఏర్పాటు చేస్తానన్నారు.

భక్త కనకదాసు అడుగుజాడల్లో నడుద్దాం..

- కురబలు విద్యపై దృష్టి సారించాలి

విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సామకోటి

విశాలాంధ్ర–గోరంట్ల: కురబ కులస్తుల ఆరాధ్యదైవం భక్త కనకదాసు స్ఫూర్తి అడుగుజాడల్లో నడవాలని మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి, కురువ సంఘం నాయకులు సామకోటి ఆదినారాయణ తదితర వక్తలు పిలుపునిచ్చారు. గోరంట్ల పట్టణంలోని హిందూపురం రోడ్డులో కురుబ సంఘం నాయకులు గుమ్మయ్య గారి పల్లి నారాయణస్వామి కృషి పట్టుదలతో విగ్రహం ఏర్పాటుకు స్థలంను ప్రదానం చేశారు, స్థలంలో విగ్రహం ఏర్పాటు చేయగా గురువారం ప్రత్యేక జ్యోతుల ఉత్సవం అనంతరం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి తో పాటు సామకోటి ఆదినారాయణ, ఇతర మండలాల కురవ సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారుజ.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురవలు ప్రధానంగా విద్యపై దృష్టి సారించాలని విద్య ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని తప్పనిసరిగా వారి పిల్లలను పనులపై గొర్రెల పెంపకంపై కాకుండా విద్యపై మళ్లించి, ఉద్యోగాలలో స్థిరపడే విధంగా తీర్చిదిద్దాలన్నారు. కురబలు శాసించే స్థాయికి ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో నారాయణ స్వామి,మల్లికార్జున,సూర్యనారాయణ,రమేష్, వెంకట శివ , రాము ,నవీన్ కుమార్, ఆంజనేయులు, ఈశ్వర, బాలు, బాలకృష్ణ ,శ్రీరాములు, శ్రీనివాసులు,జయ చంద్ర,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన..

విశాలాంధ్ర–ఎన్‌పికుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు గ్రామీణ ప్రాంత ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని ధనియాన్ చెరువు ఎంపిటిసి,మండల వైసీపీ కన్వీనర్ కొత్త రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని దనియాన్ చెరువు గ్రామసచివాలయం వద్ద జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ దిల్షాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. శిబిరంవద్ద ఏర్పాటుచేసిన కౌంటర్ల ద్వారా అందజేస్తున్న వైద్య సేవలను ఎంపీడీవో, తహసిల్దార్ పరిశీలించారు. 450 మందికి పైగా రోగులను జెఏఎస్ హెల్త్ క్యాంప్‌లకు పిహెచ్‌సి వైద్యులు ఆసియా, ఆనంద్ వర్ధన్ స్పెషలిస్టు వైద్యులు శిరీష రెడ్డి, కంటి వైద్య నిపుణులు శిరీషలు పరీక్షించి మందులు అందజేశారు. కొందరిని మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేశారు.అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహారం స్టాల్ ఏర్పాటు చేయగా సూపర్ వైజర్ లక్ష్మి పాల్గొని దీనివల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. ఈకార్యక్రమంలో వైసీపీ మండలాధ్యక్షుడు అధ్యక్షుడు రంగారెడ్డి, తహశీల్దార్ నరేంద్రకుమార్, ఎంపిడిఓ ఆదినారాయణ, సర్పంచు నాగ మునీశ్వర నాయుడు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన రఘువీరారెడ్డి

విశాలాంధ్ర–రొళ్ల: వెంకటంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిన్నీరప్ప రెండు నెలల నుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ తుమకూరు ఆస్పత్రిలో చికిత్స పొంది స్వగ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. మాజీ మంత్రి, సిడబ్ల్యూసి సభ్యుడు డాక్టర్.నీలకంతాపురం రఘువీరారెడ్డి గురువారం పరామర్శిం చారు. మెరుగైన వైద్యం తీసుకొని ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం రత్నగిరి, గొల్లహట్టి గ్రామంలో యాదవ కులస్తులు పాలు పోసే పండుగ కార్యక్రమానికి రఘువీరా రెడ్డి హాజరయ్యారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి

విశాలాంధ్ర–కొత్తచెరువు: పారిశుద్ధ్య కార్మికుల సేవలను మరువలేని సత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. కొత్త చెరువులో మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు విజయదశమి పండుగ సందర్భంగా 25 మంది కార్మికులకు చీరలు, ప్యాంటు, షర్టు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో వీధి వీధినా తిరిగి రోడ్లు డ్రైనేజీలు ప్రతిరోజు శుభ్రం చేస్తున్న వీరి సేవలను వెలకట్టలేమన్నారు. ఇలాంటి వారికి సేవ చేయాలని తపనతోనే వీటిని పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు బోయరాజు, పెద్దన్న, నరసింహులు, కేసప్ప, సకల సుబ్బరాయుడు, చింతకాయల సుబ్బరాయుడు, సైకిల్ షాప్ బాబా, నామాల నారాయణ, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి..

స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుకై సిపిఐ నిరసన..

విశాలాంధ్ర–లేపాక్షి: లేపాక్షిలోని కుర్లపల్లి, కొండూరు క్రాస్ వద్ద వున్న జాతీయ రహదారిలో గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడు. కుర్లపల్లి గ్రామానికి చెందిన ఉప్పర భగవంతప్ప (62) సూపర్ ఎక్సెల్‌లో తన సొంత గ్రామం నుండి లేపాక్షికి వస్తుండగా కొడికొండ చెక్‌పోస్టు నుండి హిందూపురం వైపు జాతీయ రహదారిలో అతి వేగంగా వెళ్తున్న లారీ ఢీకొంది. అతను అక్కడిక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య సుశీలమ్మతో పాటు ముగ్గురు కుమార్తెలు వున్నారు. సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, వ్యవసాయ సంఘం నాయకుడు గోవింద్ రెడ్డి, జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. స్పీడ్ బ్రేకర్లు లేక మలుపు లలో ప్రమాదాల జరుగుతున్నాయని, కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం చేయడం మంచిది కాదన్నారు.

ఓట్ల తొలగింపుపై ఫిర్యాదు చేస్తాం

మాజీ ఎమ్మెల్యే గోనుగుంట సూర్యనారాయణ

విశాలాంధ్ర–ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గంలో దొంగ ఓట్లు తొలగింపులు, ఓట్లపై అన్యాయం జరిగితే ప్రజాప్రతినిధుల పైన, అధికారుల పైన కేంద్ర ఎన్నికల సంఘంకు ఫిర్యాదు చేస్తామని మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బిజెపి నాయకుడు గోనుగుంట సూర్యనారాయణ తెలిపారు. గురువారం మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కుటుంబానికి రెండేసి ఓట్లు ఉండవచ్చునని, ప్రజలకు మాత్రంఅర్హత ఉండి కూడా ఒక్క ఓటుకు కూడా లేకపోవడం దారుణమని తెలిపారు. ఫారం 6, ఫారెన్ 7 తదితర వాటిపైన పారదర్శకత లేదని, ఎమ్మెల్యే చెప్పిన విధంగా అధికారులు సిబ్బంది తమ విధులను నిర్వహించడం దారుణమన్నారు. తాను కూడా మరోసారి నియోజకవర్గంలో ఓట్ల విషయంలో తగిన విచారణ జరిపి, అనర్హులకు ఓటుహక్కు కల్పిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఓటు చేర్పడంలోనూ తొలగించడం లోనూ అధికారులు, బిఎల్వోలు ప్రజాప్రతినిధులు చెప్పినట్లు చేస్తే జైలుకు వెళ్లడం తప్పదని హెచ్చరించారు.

బాధితులకు ఆర్థిక సహాయం.. గోట్లూరు గ్రామానికి చెందిన మధు అనే పేద విద్యార్థిక ఎల్.ఎల్.బి కోర్సు కొరకు రూజ.10 వేలు, ఏలుకుంట్ల గ్రామానికి చెందిన ఆ దెబ్బ కుమారుడు వైద్య ఖర్చులకు రూ.15వేలు, ఆర్.ఎర్రగుంట గ్రామానికి చెందిన పూజారప్ప వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15వేలు, పట్టణానికి చెందిన ఎర్రగుంటలో గల మెకానిక్ సలీంకు కొద్ది రోజుల క్రితం కాలుకు సర్జరీ చేయించుకున్న అందువల్ల అతని మెరుగైన వైద్యం కోసం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు గోనుగుంట్ల సూర్యనారాయణ అందించారు. బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులందరికీ పట్టాలు ఇచ్చేవరకు పోరాటం..

వ్య.కా.సం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్

విశాలాంధ్ర–చిలమత్తూరు: అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ ఇంటి పట్టాలు ఇచ్చేంత వరకు పోరాటం కొనసాగుతుందని వ్య.కా.సం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టాలు మంజూరు చేయాల్సిన వారి సంఖ్య చిలమత్తూరులో 179 మంది కోడూరులో 100 మంది ఉన్నారని అన్నారు. అనువైన ప్రదేశాల్లో ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు పట్టాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణాలు పూర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరుకు సర్వే నెంబర్ 805 లో గుడిసెలు వేసుకొని ఉంటామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మీనారాయణ, రామచంద్ర, సదాశివరెడ్డి, చందు, శివ, చరణ్, రియాజ్ పాల్గొన్నారు.

ఘనంగా దసరా మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని పలు దేవాలయాలలో మంగళవారం దసరా శరన్నవరాత్రుల మహోత్సవ వేడు కలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. తొగటవీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి అర్చకులు అభిషేకం, అర్చన నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు లలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు బంధనాథం వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ, కోశాధికారి డివి వెంకటేశులు (చిట్టి) ఉప కార్యదర్శి బండి నాగరాజు పాల్గొన్నారు.

సాలే వీధిలో గల అంబాభవాని దేవాలయంలో ఆలయ కమిటీ, స్వకుల సాలె సమాజం ఆధ్వర్యంలో అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించి విశేష పూజలు చేశారు. అలంకరణ దాతలుగా సిద్ధి రాజేష్ సిల్క్స్, పొందే సుబ్రహ్మణ్యం వ్యవహరించారు.

యాదవ వీధిలో గల గాయత్రి దేవాలయంలో 5వ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకం నిర్వహించారు.ధనలక్ష్మిదేవిగా అమ్మవారు దర్శన మిచ్చారు. కార్యక్రమంలో అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజశేఖర్ శాస్త్రి, దేవాలయ అర్చకులు సంపత్ కుమార్‌శాస్త్రి, విజయ్ కుమార్ శాస్త్రి, అర్చక సంఘం పాల్గొన్నారు.

లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో.. కొత్తపేటలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అర్చకులు సుదర్శనచార్యులు, సునీల్‌కుమార్ ఆచార్యులు, ఆలయ దేవస్థానం కమిటీ, దాతల ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత స్వామి వారికి, పద్మావతి అమ్మవారికి ప్రత్యేక పూజలు, క్షీరాభిషేకం నిర్వహించారు. అమ్మవారు ధనలక్ష్మిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. కార్యక్రమంలో దేవస్థానం, శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జ్ఞానబోధ సభా ట్రస్టు సభ్యులు మెటికల కుల్లాయప్ప, శంకర సంజీవులు, దత్త సాంబశివ, రంగా శ్రీనివాసులు, గుడీట్టి రామాంజనేయులు, సాగా సురేష్, బేళ్లే నాగప్ప, వాలంటీర్స్ పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి దేవస్థానంలో.. పట్టణంలోని సాలే వీధిలో గల పెద్దమ్మ తల్లి దేవస్థానంలో ఐదవ రోజు గురువారం అర్చకులు, బుగ్గా వంశస్థులు పుష్పాల వేణుగోపాల్, నాగమణి, బుగ్గ పెద్దన్న, రమాదేవి భక్తాదుల నడుమ నిర్వహించారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చకులు నిర్వహించారు. అనంతరం అమ్మవారు ధనలక్ష్మి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో... పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం, వాటి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ఐదోరోజు గురువారం అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు ధన లక్ష్మి దేవిగా అలంకరణ చేశారు. పూజ సేవకర్తలుగా కోటవీధి, బ్రాహ్మణ వీధి, మార్కెట్ వీధిలలోని ఆర్యవైశ్యులు వ్యవహరించారు. సుబ్రహ్మణ్య హెూమం చేశారు.

.. పట్టణంలోని దుర్గమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవ రాత్రుల మహోత్సవ వేడుకలు ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పర్వతయ్య, డైరెక్టర్లు, దాతలు, భక్తాదులు నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకం కుంకుమార్చన నిర్వహించారు. తదుపరి సాయంత్రం దుర్గమ్మ తల్లి అమ్మవారు భక్తులకు చండీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

లక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయంలో.. శ్రీనివాసనగర్ (గుడ్డి బావి) వీధిలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 5వ రోజు గురువారం ఉదయం అర్చకులు రాజేష్ ఆచార్యులు, మోహన్‌స్వామి వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ పంచామృతాభిషేకం, పుష్ప అలంకరణ, అష్టోత్తర నామావళి పూజ, సామూహిక హెూమాలు, సహస్ర నామార్చన నిర్వహించారు. లక్ష్మీ ధన్వంతరి అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చారు. అలంకార దాతలుగా రామలింగయ్య కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో 5వ రోజు గురువారం భక్తాదులకు స్వామివారు లక్ష్మీనరసింహస్వామి అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయ దాతలుగా జగ్గా లక్ష్మీదేవి, జగ్గా నాగరాజు, జగ్గా నరసింహులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రమణ్యం, వైస్ చైర్మన్ కుండ చౌడయ్య, ఆలయ ఈవో వెంకటేశులు, డైరెక్టర్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.